"ఛ.ఛ." అదిరిపడ్డాడు మేనేజర్. "... నా ఉద్దేశ్యం... నీకు ఇప్పట్లో పెళ్ళి ప్రయత్నాలేవి జరగడం లేదు కదా? ఎందుకంటే, పెళ్ళి చేసుకున్న అమ్మాయిలు చాలా మంది ఇక్కడ పనికి చేరిన మూడో నెలలోనే పని వదిలేసి పిల్లలకి స్వెట్టర్లు అల్లటం అదీ చేసేవారు" బట్టతల మీద మొట్టికాయ పడుతుందేమో అన్నంత కంగారుగా చెప్పేశాడు.

"నాకు స్వెట్టర్లు అల్లటం రాదు" చెప్పింది కళ్యాణి.

"అయితే సరే!"

కళ్యాణికి ఆ బట్టతల వెనక మెదడు అనే పదార్థం వుందా అని అనుమానం కలిగింది. బట్టతల మాత్రం మావె పెట్టాడేమో, నిగనిగలాడుతోంది. ఫ్యానుగాలికి ఆరు వెంట్రుకలు వరిచేలోని మొక్కల్లా వూగిపోతున్నాయి.

"నీకు ఎన్ని భాషలొచ్చు?"

"దేశ భాషలందు తెలుగు లెస్స! ఒక్క తెలుగు మాత్రమే మాట్లాడతాను. ఆంగ్లమంటే నాకు వళ్ళుమంట!"

కెవ్వున అరిచాడు మేనేజర్. కళ్యాణి కుర్చీలోంచి చప్పున లేస్తూ, "ఏం జరిగింది?" అడిగింది కంగారుగా.

మేనేజర్ సమాధానం చెప్పలేదు.

కళ్యాణి జాలిగా చూస్తూ, "మీ ఆవిడ గానీ గుర్తుకు వచ్చిందా?" అడిగింది.

"అబ్బే అదేం కాదు. నీకు తెలుగంటే అంత మక్కువా?"

"అవును! తేనెకన్నా తీయనిదీ తెలుగు భాష.."

మేనేజర్ వెంటనే అందుకున్నాడు. "హోహోహో! తెలుగు భారతి అందియలు పలికె ఈ వేళా..." అని చిన్న రాగం తీసి ఆపేస్తూ, "...నీకు ఉద్యోగం ఇచ్చేశానమ్మాయ్! పరభాషల వాళ్ళని నీ జ్యేష్ఠురాలు (సీనియర్) చూసుకుంటుందిలే! నువ్వు మాత్రం అచ్చంగా బావు గీసిన పదహారణాల తెలుగు ఆడపడుచులా అలంకరించుకుని రావాలి. మరచిపోయాను, జడ కుప్పెలు కూడా పెట్టుకు రావడం మరచిపోకు!" చెప్పాడు.

"అలాగేనండీ! కానీ, చిన్న అనుమానం!" అందామె.

"ఏమిటమ్మాయ్?"

"మరేం లేదు. తెలుగంటే మీకు అంత ప్రీతి ఏర్పడటానికి కారణమేంటో తెలుసుకోవచ్చా?"

"ఎందుకులేదు? తప్పకుండా! (ప్రైవేట్? ష్యూర్!) నేను దూరదర్శన్ అభిమానిని. తెలుగు కార్యక్రమాలు ఎక్కువగా చూస్తుంటా!" అన్నాడు కంగారుగా.

కళ్యాణి అరిచినందుకు సిగ్గుపడింది. "ఏమీ లేదు, నేనూ దూరదర్శన్ అభిమానినే! తెలుగు కార్యక్రమాలు ఎక్కువగా చూస్తుంటా!" చెప్పింది.

"అలాగా!" అని తిరిగి కూర్చుంటూ, కుదుటపడ్డాక, "... ఇక నువ్వు వెళ్ళొచ్చు. రేపుదయం వచ్చి చేరిపో!" అన్నాడు.

"అలాగే. కృతజ్ఞతలు" కళ్యాణి తలుపు తీసుకుని బయటకు వచ్చింది.

బయట రిసెప్షన్ దగ్గర నిలబడిన ఒక జంటని చూడగానే ఆమె అప్రయత్నంగా అక్కడే ఆగిపోయింది. కళ్ళు పెద్దవయ్యాయి.

కారణం – ఆ జంట నిరంజనం, రాజమ్మలు!

** ** ** **

హరిశ్చంద్రకి తన మీద తనకే అపరిమితమైన జాలి కలుగుతోంది. వేసిన ప్రతీ ప్లాన్ ఈడ్చి తంతోంది. స్వప్నలో ఏ మాత్రం స్పందన పుట్టించలేక పోతున్నాడు.

అతను చాలా సేపు ఆలోచించాడు. బంధువుల ఇంటికి వెళ్ళిన వసుంధర తిరిగి వచ్చేలోపు ఎలాగయినా సరే, స్వప్నలో కదలిక తెప్పించి ఆమెను అనుభవించాలి!

క...ద...లి...క!

అక్కడ ఆగిపోయాడతను. బ్లూ ఫిల్మ్ చూడటంవల్ల కోరిక పెరిగినప్పుడు – నగ్నంగా చూడటం వల్ల కూడా కోరిక కలగాలి. స్వప్నలో కోరిక కలగాలంటే తను న...గ్నం...గా కనపడాలి!

ఆ ఆలోచన రాగానే అతను పథకాన్ని సిద్ధం చేసుకోవడం ప్రారంభించాడు. ఆదే ఆలోచనతో

## సీక్రెట్ లవ్



రామం పెళ్ళికి వచ్చిన మిత్రులందరికీ ఒకే సస్పెన్స్. నోట్లో వేలెడితే కొరకడనే పేరున్నవాడు లవ్ మ్యారేజ్ ఎలా చేసుకుంటున్నాడని? రామం చిన్నప్పటి నుంచే పుస్తకాలు, పరీక్షలు, లైబ్రరీలు, దిన చర్య రాసుకునే టైపు. పి.జి. వరకూ ఇటువంటి పనులతోనే కొనసాగాడు. అందరూ సాయంత్రాలు కలర్‌ల కోసం తిరుగుతుంటే కూడా అతను అలాగే కంటిన్యూ అయ్యాడు. పై పెచ్చు పర్టిక్యులర్ సాయంత్రాలు ఎట్లైనా వెళ్దామంటే "మా కుక్కను గంట సేపు బయట తిప్పాలిరా" అనేవాడు. "వాడు కుక్కలతో షికారు వెళ్తాడు కానీ మనతోనా?" అనే వాళ్ళందరూ. మిత్ర బృందం ఎక్కడో ఉద్యోగాలకు వెళ్ళవలసి వచ్చినా వాడు ఇంటి పట్టు ఉద్యోగమే చూసుకున్నాడు. అన్నింటి కంటే విచిత్రమేమిటంటే అమ్మాయిల అడ్రస్సులు, డ్రస్సులతో సహా బట్టీయం వేసేవాడు. క్లోజ్ ఫ్రెండ్ వాసుక్కూడా ఈ విషయం సస్పెన్సే. అతను పి.జి. తర్వాత ఆర్నెల్లు మిలెట్రీ ట్రైనింగ్ వెళ్ళాడు. అతనూ "నాకేం అంతుపట్టడం లేదురా" అనేవాడు.

మొత్తానికి అందరూ రామం పెళ్ళి తంతు, అయిపోయేంత వరకూ ఓపిక పట్టి ఆఖరుకు తెగించి అడిగేశారు. "మీరన్నవన్నీ నిజమేరా. పి.జి. వరకూనూ ఉద్యోగం వచ్చిన తర్వాత కూడా నాకు ఏ అమ్మాయితో పరిచయం లేదు. కాని ఈ మధ్యే రెణ్ణెల్ల క్రితం సాయంత్రాలు మా కుక్కను బయటకు తీసుకెళ్ళే సమయంలో అక్కడికి ఓ అమ్మాయి వాళ్ళ కుక్కను తిప్పేందుకు వచ్చేది. ఆ తర్వాత ఆస్తి మీద. కాక అమ్మాయి మీదే ప్రేమనుకుని, భూత దయ ఇంతగా వున్నవాడికి పిల్లనివ్వడం మంచిదని వాళ్ళ నాన్న అనుకున్నాడు. అలా జరిగింది మా పెళ్ళి" అని చెప్పాడు.

–మిత్ర



○ తగ్గ జవాబు ○

"ఏరా గోపీ! ఇంగ్లీషులో పాల గురించి నాలుగు పేజీల వ్యాసం రాయమంటే, ఒకే ఒక పేజీ రాసి తీసుకొచ్చావేంరా బడుద్దాయ్?"

"నేను 'కండెన్స్‌డ్' పాల గురించి రాశాను మాస్టారూ!"

– జీ.వి.జీ.